RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 17 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 15



2లో

# ట్రాక్టర్ బోల్తా - ఇరువురు మృతి

# యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి

## - క్రికెట్ టోర్నమెంట్ తో యువతలో భలే క్రేజ్

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జనవరి16):

తాటిపర్తి చంద్రశేఖర్...పోటీ చేసిన తొలి సారే ఎమ్మెల్యే..అంతేకాదు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి... యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు... నిత్యం ఒక్కో మెట్టు ఎక్కుతూ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని ఒకవైపు వారి కష్ట సుఖాలను పంచుకుంటూనే మరోవైపు క్రీడలలో యువతతో మమేకమై మీవెంట నేనున్నానంటూ తెలియజేస్తున్నారు.టిసిఆర్ కప్ పేరిట సంక్రాంతిసంబరాలలో భాగంగా సంక్రాంతికి నేను వచ్చాను అంటూ అతి తక్కువ సమయంలోనే క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. టోర్నమెంట్ అనౌన్స్ చేసిన వెంటనే నియోజకవర్గంలో సుమారు 80 గ్రూపులు పాల్గొనడం విశేషం.ఒకానొక సమయంలో అధికార పార్టీకి చెందిన నాయకులు టోర్నమెంట్ ను అడ్డుకోవాలని ప్రయత్నాలు సైతం చేసి ఉన్నారు. ఆయన ఎట్టి పరిస్థితులలో టోర్నమెంట్ను ఏర్పాటు చేయాలన్న సదుద్దేశంతో పట్టణ శివారులోని గురుకుల పాఠశాల ఆవరణలో టోర్నమెంట్ ప్రారంభించారు. అక్కడ సైతం అడ్డుకోవటమే కాక పార్టీ జెండాలు ఏర్పాటు చేశారంటూ సంబంధిత పాఠశాల అధ్యాపకులను సైతం ఇబ్బందులకు గురి చేయడంతో కేవలం అధికారుల సౌలభ్యం కోసం వారి అనుమతితో క్రీడలను ప్రారంభించారు. ప్రతిసారి ఇలా అధికార పార్టీకి చెందిన కొందరు సాక్షాత్తు ప్రజల ఆమోదంతో వారి మన్ననలను పొంది గెలుపొందిన నాయకుడిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన సైతం నేటి నేటికీ ప్రజలలో నెలకొని ఉంది.దీనికి పర్యవసానం స్థానిక సంస్థలు ఎన్నికల్లో చూపుతామని వారు బహిరంగంగానే తెలియజేస్తున్నారు. దీనితో ఆయన పట్టణంలోని పుల్లలచెరువు రోడ్డులో కేవలం కొద్ది గంటలలోనే బృందావన గార్డెన్స్ లో క్రీడా మైదానాన్ని సొంత నిధులు వెచ్చించి మరి ఏర్పాటు చేసినారు. అక్కడే గత రెండు మూడు రోజులుగా పోటీలు జరుగుతున్నాయి. ఎమ్మెల్యే ఏర్పాటు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని అధికార పార్టీకి చెందిన కొందరు అడ్డు కావాలని చూస్తున్న ఎమ్మెల్యే మాత్రం వారిని తొక్కుకుంటూ పైకి వెళ్తున్న మాట మాత్రం వాస్తవమని నియోజకవర్గ ప్రజానీకం అంటున్నారు. నిత్యం





2లో

# విధులకు డుమ్మా కొట్టిన సచివాలయ సిబ్బంది !




అగ్ని న్యూస్, గిద్దలూరు (జనవరి 16): గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రము అర్ధవీడు సచివాలయంలో సమయం 11 గంటలు అయినా ఆఫీస్ కు సిబ్బంది రాకపోవడం గమనార్హం. ప్రజలు పలు పనుల కోసం ఆఫీస్ కు వచ్చి వెను తిరగాల్సిన

2లో

# ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



అగ్నిన్యూస్, కంభం (జనవరి16): మండలంలోని కలగట్ల వద్ద పొగాకు కూలీల ట్రాక్టర్ టక్కు డోర్ ఊడిపడిన ఘటనలో మార్కాపురం మండలం భూపతిపల్లి గ్రామానికి చెందిన మెడం కాశయ్య, మల్లాపురం శ్రీను మృతి మృతి చెందగా మరో ఐదుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం

2లో

# ట్రావెల్ బస్సు బోల్తా

## మార్కాపురం ప్రయాణీకుల కు గాయాలు



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 16): శ్రీ లక్ష్మీ నరసింహా ట్రావెల్స్ బస్సు మార్కాపురం నుంచి బెంగుళూరు వెళ్తుండగా అన్నమయ్య జిల్లా కురబలకోట వద్ద ప్రమాదం జరిగింది. రైల్వే ఫ్లై ఓవర్పై గురువారం వేకువజామున బస్సు డివైడర్ను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో

2లో

## ట్రాక్టర్ బోల్తా - ఇరువురు మృతి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, కంభం (జనవరి 16): బెస్తవారపేట మండలం కలగొట్ల వద్ద పొగాకు కూలీల ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటన లో మార్కాపురం మండలం భూపతిపల్లి గ్రామానికి చెందిన కాశయ ,శ్రీను అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు.అలాగే మరో ఐదుగురికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను కంభం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి

మొదటి పేజీ తరువాయి

12 గ్రూపులు పోటీలలో పాల్గొంటున్నాయి. రెండు చోట్ల కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ముఖ్యంగా క్రీడాకారులకు ఇబ్బందులు లేకుండా ఎమ్మెల్యే తగిన చర్యలు చేపట్టి ఉన్నారు. వారికి నీటి వసతి భోజన వసతి దుస్తులను సైతం ఇప్పటికే పంపిణీ చేశారు. నిత్యం క్రీడలకుహాజరవుతున్న గ్రూపులకు భోజన వసతిని తానే స్వయంగా అమలుపరిచి ఉన్నారు. నియోజకవర్గ ప్రజలలో మాత్రం మంచోడిగా పేరుగాంచి యూత్ ఐకాన్ గా నిలుస్తూ ప్రజల మన్ననలను పొంది అనునిత్యం ప్రజల కోసం కృషి చేస్తున్న తాటిపర్తి ఎక్కడ అధికార పార్టీకి చెందిన వారు ఎక్కడ అంటూ బహిరంగంగానే అంటున్నారు. గురువారం ఎర్రగొండపాలెం పట్టణంలో జరిగిన మ్యాచ్ టీం సభ్యులతో కలిసి ఆయన సైతం పోటీలలో పాల్గొన్నారు. నాయకుడంటే ఇలా ఉండాలి అంటూ ప్రజల సైతం తాటిపర్తిని మెచ్చుకుంటున్నారు.

## విధులకు డుమ్మా కొట్టిన సచివాలయ సిబ్బంది !

మొదటి పేజీ తరువాయి

పరిస్థితి ఏర్పడింది. అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. అధికారులు స్థానికంగా లేకపోవడంతో ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. సచివాలయాలపై, ఎంపీడీఓ పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం.మండల కేంద్రములో ఇలావుంటే మిగతా గ్రామాల సచివాలయాల పరిస్థితి ఏంటో అని జనం గుసగుసలాడుకుంటున్నారు.

## ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజీ తరువాయి

వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అన్నా రాంబాబు కంభం ప్రభుత్వం ఆసుపత్రికి వెళ్లి కాశయ్య, శీను భౌతికయానికి నివాళులర్పించారు. వీరి కుటుంబ సభ్యులను పరామర్శించి రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబాన్ని అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు భరోసా ఇచ్చారు.

## ట్రావెల్ బస్సు బోల్తా మార్కాపురం ప్రయాణీకుల కు గాయాలు

మొదటి పేజీ తరువాయి

మార్కాపురం పరిసర ప్రాంతాలకు చెందిన 10 మందికి గాయాలయ్యాయి. వారిలో ఎనిమిది మందిని మదనపల్లి కి, మరో ఇద్దరిని తిరుపతి రుయా కు తరలించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## మాజీ డీలర్ పిచ్చిరెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే లు కేపీ,అన్నా





అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి16):

మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన మాజీ డీలర్, వైసిపి నాయకులు అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందగా విషయం తెలుసుకున్న మార్కాపురం మాజీ ఎమ్మెల్యే,గిద్దలూరు వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి,మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ ఇన్చార్జి అన్నా రాంబాబు లు పిచ్చి రెడ్డి గారి భౌతికాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట స్థానిక వైసీపీ నాయకులు ఉన్నారు.

## అగ్ని న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మార్వో, ఎంపీడీవో

### నిష్పక్షపాతంగా దమ్మున్న వార్తలు రాస్తు ఎవరికి అనుకూలం కాదంటూ ప్రశంసలు





అగ్ని న్యూస్,పెద్దారవీడు(జనవరి 16):

మండల కేంద్రంలో పెద్దారవీడు ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయంలో అగ్ని న్యూస్ దినపత్రిక 2025 సంవత్సర క్యాలండర్ ను, ఎంపీడీవో జాన్ సుందరం, ఎమ్మార్వో పులి శైలేంద్ర కుమార్ , డిప్యూటీ ఎమ్మార్వో ఖలీల్ , ఆర్ ఐ. గోపి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని దినపత్రిక చైర్మన్ కాళంరాజు రామకృష్ణ ఆధ్వర్యంలో మంచి గుర్తింపు పొంది "అగ్ని రామకృష్ణ" ఇంటి పేరును సొంతం చేసుకున్నారు అని కొనియాడారు. అగ్ని న్యూస్ లో దమ్మున్న వార్తలు రాస్తూ పత్రిక విలువలు కాపాడుతూ ఎవరికి అనుకూలంగా కాక నిష్పక్షపాతంగా,స్వతంత్రంగా ప్రజల పక్షాన నిలబడి వార్తలు రాస్తుందన్నారు. నిరంతరం ప్రజల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేస్తుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది , పంచాయతీ సెక్రెటరీ లు,ఎంపీడీవో కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పెద్ద యాచవరం, పెద్ద నాగులవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి16): గురువారం మండలంలోని పెద్ద యాచవరం పెద్ద నాగులవరం గ్రామాల లో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న, అలసంద పంటలను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. లేత పైర్లు అయిన మొక్కజొన్న, అలసంద పంటల యందు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. అలానే మొక్కజొన్న, అలసంద పంటల కొత సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. తదుపరి పెద్ద యాచవరం, పెద్ద నాగులవరం గ్రామాల యందు గ్రామ సభలు నిర్వహించి రబీ 2024 సీజన్ యందు రైతులు సాగు చేసిన ప్రతీ పంటను రైతు సేవాకేంద్రం సింబ్బందిని సంప్రదించి ఈ - పంటలో నమోదు చేపించుకోవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద యాచవరం, పెద్ద నాగులవరం రైతు సేవా కేంద్రం సిబ్బంది జయంతి, నవ్య ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆర్టిసి బస్టాండ్ లో దొంగతనం








అగ్నిన్యూస్,పొదిలి(జనవరి16): పొదిలి ఆర్టిసి బస్టాండ్ లో దొంగతనాలు నిత్యకృత్యం అయ్యాయి. బస్టాండ్ కు రావాలంటే భయపడవలసిన పరిస్థితి నెలకొంది. ప్రతీ రోజూ విలువైన సెల్ ఫొన్లు,నగదును జేబుదొంగలు దొచుకుంటున్నారు. అరికట్టవలసిన అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా దొంగలు ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఒక యువతి పర్సును కొట్టేశారు. పర్సులో రూ 8000 నగదు ఉండడంతో యువతి కన్నీరు పెట్టుకున్నారు.పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,పోలీసులు చర్యలు చేపట్టి నుండి దొంగల బారి నుండి తమను రక్షించాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# ఆటో వెనుక డోర్ పై ప్రయాణంకు జరిమానా




అగ్నిన్యూస్,గిద్దలూరు(జనవరి16):

ఆటోలలో ప్రయాణం చేసే ప్రయాణికులు ఇకనుండి వెనుక డోర్ పై కూర్చొని ప్రయాణం చేయకూడదని అలా చేసినట్లయితే ఆటో డ్రైవర్ కు జరిమానా విధించడం జరుగుతుందని ఎస్ఐ కే సురేష్ హెచ్చరించారు.తాజాగా బేస్తవారిపేట మండలం కలగట్ల వద్ద పొగాకు కూలీలు ట్రాక్టర్ ట్రక్కు డోర్ పై కూర్చుని ప్రయాణిస్తూ డోర్ ఊడిపడి మరణించడం జరిగిందని, ఇక మీదట అలా జరగకుండా చూసుకోవాలని ఆటోల డ్రైవర్స్ కు ఎస్సై విజ్ఞప్తి చేశారు. ఆటో వెనుక డోర్ ను ఓపెన్ చేయరాదని ఒకవేళ వెనుక డోర్ ను ఓపెన్ చేసినా లేక ఆటో వెనుక డోర్ మీద ప్రయాణికులు ప్రయాణం చేసిన ఆ ఆటో కు 500 రూపాయలు జారినమా విదించబడునని, ఆ ఆటో యొక్క డోర్ ను క్లోజ్ చేసి వెల్డింగ్ చేయడం జరుగుతుందని ఎస్సై కె. సురేష్ హెచ్చరించారు.




# డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి

## - భద్రత మాసోత్సవాల సమావేశంలో డిపో మేనేజర్

అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి16):డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని డిపో మేనేజర్ నరసింహులు తెలిపారు. గురువారం గ్యారేజీ యందు డిపో మేనేజర్ భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ఎంవిఐ మాధవరావు తో సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ డ్రైవర్లు జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు.ఎం వి ఐ మాట్లాడుతూ డ్రైవర్లు తగిన విశ్రాంతి తీసుకుని ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రమాదాలు లేని డ్రైవింగ్ చేయాలని తమ అమూల్యమైన సందేశం ఇచ్చారు.ఈ సమావేశానికి సుమారు 60 మంది టీటీడీ స్టాఫ్ డ్రైవర్లు, కండక్టర్లు మెకానికులు పాల్గొన్నారు.

# మార్కాపురం క్రీడా వికాసకేంద్రం లీజుకు దరఖాస్తుల ఆహ్వానం

అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి16): స్థానిక మార్కాపురం క్రీడా వికాస కేంద్రం లీజుకు టెండర్ల దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డి ఎస్ డి ఓ జి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు తమ టెండర్లను ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి మూడో తేదీ వరకు డాక్టర్ పి ఆనంద్ మినీ స్టేడియం ఒంగోలు నందు అందజేయాలని సూచించారు. టెండర్లను ఆరవ తేదీ బహిర్గతం చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 9121106840 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచిన టీమ్ లను అభినందించిన ఎమ్మెల్యే




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జనవరి16):

నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో గురువారం స్విమింగ్ పుల్ గ్రౌండ్ నందు జరిగిన పుల్లలచెరువు తిరుమలగిరి కాలనీ టీమ్స్ జరిగిన మ్యాచ్ లో పుల్లలచెరువు టీమ్ విజయం సాధించిగా వారిని తాటిపర్తి చంద్రశేఖర్ అభినందించారు. పుల్లలచెరువు టీమ్ లో వికెట్ తీసిన ప్రతి ఒక్కరికి చాపలమడుగు సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి వికెట్ కి రూ.500 లు బహుమతిగా ప్రకటించారు.టీమ్ లో వికెట్ తీసిన, ప్లేయర్స్ కి నగదుని మండల నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల నాయకులు కోటి రెడ్డి, లింగంగుంట్ల ప్రసాద్, రోషి రెడ్డి, సుబ్బయ్య, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోమరోలు టీమ్ ను అభినందించిన ఎమ్మెల్యే చంద్రశేఖర్




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జనవరి16): నియోజకవర్గ కేంద్రంమైన యర్రగొండపాలెంలో స్థానిక ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో యర్రగొండపాలెం టీమ్ పై విజయం సాధించిన కోమరోలు టీమ్ ను ఎమ్మెల్యే చంద్రశేఖర్ అభినందించారు.ఆయనతో పాటు పుల్లలచెరువు మండల వైసిపి సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, రోసిరెడ్డి నాయడుపాలెం సర్పంచ్ ఆవుల కోటిరెడ్డి, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, గడ్డం సుబ్బయ్య, కె.వెంకటరెడ్డి, కె.నాగేశ్వరరావు, ఒంటేరుశ్రీను తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## బుసలు కొడుతున్న నాగుపాము



అగ్నిన్యూస్,గిద్దలూరు(జనవరి16):

పట్టణంలోని స్థానిక ముండ్ల పాడు రోడ్డు లోగల ఒక షెడ్డులో గురువారం ఒక నాగుపాము కలకలం సృష్టించింది. వెంటనే యజమాని భూపాల్ స్థానిక అటవీ శాఖ అధికారులకు తెలియపరచారు.ఎఫ్ ఆర్ ఓ మధు ప్రియాంక ఆదేశాల మేరకు డి ఆర్ఓ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో రెస్క్యూ టీం మౌలాలి ,ప్రసాద్ ,శివ అక్కడికి చేరుకొని చాకచక్యంగా పామును పట్టుకొని స్థానిక అటవీ ప్రాంతంలోకి వదిలిపెట్టారు.

## ఆదర్శవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్



అగ్నిన్యూస్,గిద్దలూరు(జనవరి16):

భారత దేశంలో 42 సం.లు గా విద్యార్థి, యువకులను చైతన్య పరచి దైవాదేశాలకు అనుగుణంగా సమాజ పునర్నిర్మాణానికి స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ సంసిద్ధుల్ని చేస్తుంది. విద్యాలయాల్లో నైతిక విలువల్ని పెంపొందిస్తు, ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజెషన్ కృషి చేస్తుంది. ప్రతివారం చిన్న పిల్లలకి, విద్యార్థులకు, యువకులకు నైతిక శిక్షణ కొరకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగా సంక్రాంతి సెలవులు పురస్కరించుకొని గిద్దలూరు లోని చిన్న మసీద్ నందు ప్రతి ఏడు లాగానే ఈసారి కూడా హై స్కూల్ స్థాయి పిల్లలకి నైతిక శిక్షణ తరగతులను ఎస్ ఐ ఓ నిర్వహించింది. ఈనెల13నుండి16వ తేదీ వరకు విద్యార్థులకు నైతిక ఆధ్యాత్మిక సందేశాత్మక శిక్షణా తరగతులను ఎస్ఐఓ నిర్వహించింది. ఇందులో 50 మంది విద్యార్థులు పాల్గొని ప్రయోజనం పొందారు.గురువారం నాడు శిక్షణ తరగతుల ముగింపు సమావేశం జరిగినది. ఇందులో తరగతులకు హాజరైన విద్యార్థుల్లో విశేష ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎం. పి . జే. సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ ఎస్. ఎం. ఖదీర్ బాషా, ఎస్ ఐ ఒ స్థానిక అధ్యక్షులు ఫయాజ్ హుస్సేన్,సభ్యులు ఇంకా మస్జిద్,ఇమాం లు అబ్దుల్ రషీద్, మౌలానా,అబ్దుల్ హక్,మౌలానా ఉస్మాన్ హఫీసబ్ పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET
WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)